# స్విట్జర్‌ల్యాండ్ ప్రజాప్రతినిధులు అంతర్జాతీయ భాష ఎస్పెరాంతో సంస్థకు (UEA) నోబుల్ బహుమతిని ఇవ్వాలని చేస్తున్న సిఫారసు

ఎస్పెరాంతో ప్రపంచ శాంతిని కాంక్షించే భాష. ఈ భాషకు ఏ దేశంతోను, రాజకీయ, చారిత్రక బంధాలు లేకపోవడం వల్ల ఈ భాషను మాట్లాడే విభిన్న దేశాలకు చెందిన వారి మధ్య సంబంధాలు ప్రజాస్వామ్యయుతంగా ఉంటున్నాయి. ఐరోపా యూనియన్‌లో ఈ విషయాన్ని అర్థం చేసుకుని ఏ ఒక్క భాషకు ప్రత్యేక హోదా ఇవ్వలేదు. తద్వారా అనేక భాషల మధ్య అనువాదాల వల్ల ఖర్చులు పెరిగాయి. ఈ అనువాదాలు కూడా పూర్తి సంతృప్తిని ఇవ్వటం లేదు.

ఆఫ్ఘనిస్తాన్‌లో శరణార్థులు శిబిరాలలో 'ఎస్పెరాంతో'ను ఒక శాంతి సందేశాత్మక భాషగా బోధిస్తున్నారు. శత్రు భావనలకు దూరం చేయటానికి అది ఉపయోగపడుతున్నది. జపాన్, కొరియా యువత కలసి నిర్వహించుకుంటున్న విడిది శిబిరాలలో సమానత్వ భావనపై ఆధారపడ్డ సంబంధాలను నిర్మించుకుంటున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానంతోపాటు ఎస్పెరాంతో భాషను నేర్చుకున్న అల్ప సంఖ్యాక స్వదేశీ జాతుల ప్రతినిధులు వారి హక్కులు, సంస్కృతి సంపదలను రక్షించుకునే పరిజ్ఞానాన్ని సంపాదించుకున్నారు.

ఐక్యరాజ్య సమితికి చెందిన విద్యా సాంస్కృతి సంస్థ (యునెస్కో) ఎస్పెరాంతో ఆశయాలు తన ఆశయాలు ఒకటేనని గుర్తించింది. సమాచార ప్రసారంలో స్వేచ్ఛ, విద్యలో పురోగతి, ప్రధానంగా శాస్త్రరంగంలోను, సాంస్కృతిక రంగంలోను, యునెస్కో 1954లో ఒకసారి, 1985లో మరోసారి 'విశ్వ ఎస్పెరాంతో సంస్థ (యు.ఇ.ఎ) ఈ రంగాలలో నిర్మాణాత్మక పురోగతి సాధిస్తున్నదని తన ఓటు ద్వారా గుర్తించింది.

'విశ్వ ఎస్పెరాంతో సంస్థ' 2008లో తన నూరవ జన్మదినాన్ని జరుపుకుంటున్నది. అందువల్ల మరియు పైన ఉదహరించిన కారణాల వల్ల యు.ఇ.ఎ.ను నోబెల్ శాంతి బహుమతికై ప్రతిపాదించడమైనది ఇందుకు గుర్తించబడిన దేశాల పార్లమెంటు సభ్యులు మాత్రమే ప్రతిపాదన పంపటానికి అర్హులు. స్విస్ రాష్ట్రాల విధాన సభ సభ్యురాలైన శ్రీమతి గిసెల్‌ఓరి, మరియు స్విస్ జాతీయ సభ సభ్యులు ఫ్రాన్సిస్ జాన్‌కలమ్ ఈ ప్రతిపాదనను చేశారు. కొన్ని రోజుల క్రితమే వీరి ఉత్తరం నార్వే రాజధాని 'ఓస్లో'కు చేరింది.

ఈ ఇద్దరు పార్లమెంటు సభ్యులు మరియు స్విట్జర్లాండ్ ఎస్పెరాంతో సంస్థ అధ్యక్షురాలైన శ్రీమతి మిరెల్ గ్రోస్యేన్ గారి సమక్షంలో ఒక పత్రికా సమావేశం కూడా జరిగింది (22 నవంబర్ 2007న)

లిబ్రెనెట్ 15-11-2007

ఎస్పెరాంతో గురించి సమాచారం : ఉపయోగించే వెబ్ చిరునామాలు..

(మరింత సమాచారం క్రింది వైబెసైట్‌లలో లభిస్తున్నది)

www.geocities.com/bharato/pragajhoj/praga.telugua.htm

తెలుగు అనువాదం : పి.వి. రంగనాయకులు